ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
జిల్లా వార్తలు
5
మంగళవారం 23 జనవరి 2024



ఒకరికి కరోనా పాజిటివ్



సుభాష్‌నగర్, జనవరి 22: జిల్లా ఆసుపత్రిలో ఒక కరోనా పాజిటివ్ కేసు నమోదు అయినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కరోనా లక్షణాలు కలిగిన ఓపీ పేషంట్లకు ఆర్‌టీపీసీఆర్ పరీక్షలు నిర్వహించగా ఒకరికి పాజిటివ్ వచ్చినట్లు చెప్పారు.



కరీంనగర్ సప్తగిరికాలనీ కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణవేడుకకు హాజరైన భక్తులు



రామేశ్వరాలయంలో ప్రత్యేక అలంకరణలో ఉత్సవ మూర్తులు



మహాశక్తి దేవాలయంలో రామజ్యోతులను వెలిగిస్తున్న మహిళలు

అంతా రామమయం

- అయోధ్యలో బాల రాముడి ప్రతిష్ఠ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, దీపాలంకరణ
- పలు చోట్ల కల్యాణాలు... అన్నదానాలు... ప్రసాద వితరణలు

కరీంనగర్ కల్చరల్, జనవరి 22: అయోధ్యలో బాల రాముడి ప్రతిష్ఠ సందర్భంగా జిల్లా అంతటా ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అన్ని ఆలయాల్లో అభిషేక, అర్చనలు, ప్రత్యేక పూజలు, పారాయణాలు, అన్నదానాలు, ప్రసాదవితరణ నిర్వహించారు. ఆలయాల్లో భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. భక్తులు ప్రతిష్ఠా కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు.. ఎక్కడ చూసినా జైశ్రీరాం నినాదాలు వినిపించాయి.

● మహాశక్తి ఆలయంలో కిక్కిరిసిన భక్తజనం...

చైతన్యపురి మహాశక్తి ఆలయంలో భక్త జనం కిక్కిరిసిపోయారు. ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు ప్రధాన ఆకర్షణగా నిలిచిన సైకత శిల్పి ఆకుల వేంకటేశ్ రూపొందించిన అయోధ్య రామాలయ నమూనాను వీక్షించారు. ఆలయ నిర్వాహకుడు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ సైకత శిల్పం వద్ద పూజలు జరిపారు.

- యజ్ఞవరాహక్షేత్రంలో దర్బార్ సేవ, రాజోపచారాలు, సాయంత్రం దీపోత్సవం, రామనామ సంకీర్తన జరిపారు. కార్యక్రమంలో ఎస్‌వీఎస్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ శ్రీభాష్యం వరప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు. పాతబజార్ గౌరీశంకరాలయంలో పురాణం మహేశ్వర ఆధ్వర్యంలో సీతారామ కల్యాణం జరిగింది. ప్రకాశంగంజ్ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో మంగళంపల్లి వేణుగోపాలశర్మ ఆధ్వర్యంలో శ్రీరామచంద్రుడి పునఃప్రతిష్ఠ, అన్నదానం చేశారు. సాయంత్రం అష్టోత్తర శత కలశాభిషేకం, దీపమాలికాసేవ, 108 మందిచే కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ప్రశాంత్‌నగర్ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో బీజేపీ సీనియర్ నాయకుడు పొల్సాని సుగుణాకర్‌రావు నేతృత్వంలో భారీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. జడ్పీ క్వార్టర్స్ వేంకటేశ్వరాలయంలో అభిషేక, అర్చనలు, అన్నదానం జరిగాయి. సప్తగిరికాలని కోదండ రామాలయంలో జరిగిన పూజల్లో ఆలయ చైర్మన్ కె గౌతమరావు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యానగర్ వేంకటేశ్వరాలయంలో జరిగిన పూజల్లో అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాం భద్రయ్య, గుడిపాటి శంకర్‌రెడ్డి, కోశాధికారి దూలూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మడతల మీరయ్య, సింగిరెడ్డి రాంరెడ్డి, కార్యకర్తలు గడప సత్యనారాయణ, ఎస్‌ఆర్‌వి బ్రహ్మం,భారతమ్మ, పుష్పలత, రుద్రమ్మ పాల్గొన్నారు. సాయంత్రం సహస్ర దీపార్చన నిర్వహించారు. వాల్మీకినగర్ వాల్మీకి దేవాలయంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్ వంగల శ్రీదేవీ పవన్‌కుమార్ పూజలు చేశారు. కమాన్‌రోడ్ రామేశ్వరాలయంలో భారీ స్క్రీన్ ఏర్పాటు చేయగా భక్తులు ప్రసారాలను వీక్షించారు. భగత్‌నగర్ భవానీశంకరాలయంలో అభిషేక అర్చనలు జరిగాయి. కార్యక్రమంలో శ్రీరాంనగర్ కాలనీ వినాయక దేవాలయంలో పూజలు అన్నదానం చేశారు.

రామ్ లల్లాకు స్వాగతం పలుకుదాం...

- బండి సంజయ్‌కుమార్

అయోధ్య కరసేవలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. మహాశక్తి ఆలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు అయోధ్య రామ్ లల్లాకు స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు. రామమందిర నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రభాగాన నిలిచిందని తెలిపారు.. అనంతరం వాల్మీకి నగర్ వాల్మీకి దేవాలయంలో, పాతబజార్ గౌరీశంకరాలయంలో, మారుతినగర్ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఆ తర్వాత తాను చదివిన సరస్వతీ శిశుమందిర్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. తన నివాసంలో రామ కల్యాణాన్ని నిర్వహిస్తూ ప్రత్యక్ష ప్రసారాన్ని కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించారు.



తెలంగాణ చౌక్‌లో సంబరాల్లో పాల్గొన్న ఎంపీ, బీజేపీశ్రేణులు

బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు



కాషాయం జెండాతో నినాదాలు చేస్తున్న బండి సంజయ్

గణేష్‌నగర్, జనవరి 24: అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని నగరంలోని తెలంగాణ చౌక్‌లో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన సంబురాలు అంబరాన్నంటాయి. బీజేపీ జాతీయప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా జైశ్రీరాం నినాదాలతో తెలంగాణ చౌక్ ప్రాంతం మారుమోగింది. కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య సంజయ్ వారితో కలిసి నృత్యం చేసి ఆనందాన్ని పంచుకున్నారు.



హుజూరాబాద్‌లో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



చొప్పదండిలో భజన చేస్తున్న మహిళలు



మహాశక్తి ఆలయంలో రామజ్యోతులను వెలిగిస్తున్న ఎంపీ బండి సంజయ్‌కుమార్, పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేశ్, తదితరులు



విద్యానగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అయోధ్య రామమందిర ప్రత్యేక ప్రసారాన్ని తిలకిస్తున్న భక్తులు



అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న బల్మూరి వెంకట్

ప్రజావాణికి 120 దరఖాస్తులు

సుభాష్‌నగర్, జనవరి 16: ప్రజావాణికి 120 దరఖాస్తులు వచ్చినట్లు ఆదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కా రానికి ప్రజావాణికి వచ్చేవారి సమస్యలపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తుల్లో కరీంనగర్ మున్సిపాలిటికి సంబంధించినవి 17, జిల్లా పంచాయతీ అధికారివి 10, శంకరపట్నం తహసీల్దార్‌వి 7, ఇతర శాఖలకు సంబందించినవి 86, మొత్తం 120 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, హుజూరాబాద్ ఆర్డీవో రాజు, కలెక్టరేట్ ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయండి

- భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడండి
- వెంటనే పనులు ప్రారంభించండి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్



రేకుర్తిలో సమ్మక్క, సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు తదితరులు

కరీంనగర్ కల్చరల్, జనవరి 22: సమ్మక్క సారలమ్మ జాతరకు జిల్లా అధికార యంత్రాంగం, నగరపాలక సంస్థ, దేవాదాయ, పోలీసుశాఖ సంయుక్తంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశించారు. సోమవారం ఆయన నగరపాలక సంస్థ పరిధిలోని రేకుర్తి సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగాణాన్ని పరిశీలించి ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగే జాతర ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పనులను వెంటనే ప్రారంభించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. జాతర ప్రారంభమయ్యేందుకు నెలరోజుల వ్యవధి కూడా లేదని, ఇప్పటి వరకు ఏర్పాట్లకు సంబంధించిన యాక్షన్‌ప్లాన్ తయారు చేయలేదని, వెంటనే ప్రణాళికను రూపొందించుకొని పనులు ప్రారంభించాలని సూచించారు. జాతరకు ఐదు రోజుల ముందు నుంచే రేకుర్తి జాతరకు వచ్చే భక్తుల స్నానం కోసం నీటిని విడుదల చేయా లని, నగరపాలక సంస్థ కూడా గతంలో మాదిరిగా అన్ని ఏర్పాట్లను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ రెండేళ్ల క్రితం నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సమ్మక్క జాతర ప్రాంగణాల్లో నగరపాలక సంస్థ పక్షాన కోటి రూపాయలతో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, ఇప్పుడు కూడా అదే తరహాలో ఏర్పాటు చేస్తామని అన్నారు. అంతకుముందు వారు మాంకాళమ్మ కేతేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజచేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏదుళ్ల రాజశేఖర్, సుదగోని మాధవికృష్ణగౌడ్, పిట్టల వినోద శ్రీనివాస్, వంగల శ్రీదేవి పవన్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానకొండూర్
చెరువు కట్టకు బుంగ

మానకొండూర్, జనవరి 22: మానకొండూర్‌లోని పెద్ద చెరువు కట్టకు బుంగ పడింది. గత వర్షాకాలంలో కట్టపై ఏర్పడ్డ బుంగ ప్రస్తుతం పెద్దదయింది. ఈ బుంగ చెరువులో నుంచి ఉండడంతో కింది భాగం నుంచి నీరు లీక్ అవుతోంది. చెరువు కట్టకు బుంగపడిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా బుంగపడ్డ ప్రదేశంలో మొరం పోసినట్లు రైతులు తెలిపారు. సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు మరమ్మతులు చేయలేదని విమర్శిస్తు న్నారు. చెరువులోని నీరు బుంగ నుంచి వృథాగా పోతున్నాయని, చెరువుకు ఉన్న నాలుగు తూముల్లో రెండు తూములు మాత్రమే పని చేస్తున్నాయని రైతులు తెలిపారు. బుంగను పూడ్చివేసి చెరువులోని నీరు వృథాగా పోకుండా మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



మానకొండూర్ చెరువు కట్టకు పడ్డ బుంగ



జాతీయ బాలికా దోనోత్సవం సందర్భంగా సంతకం చేస్తున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

ఆడపిల్లల బంగారు భవిష్యత్‌కు బాటలు

జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ టౌన్, జనవరి 22: సమాజానికి మణిహారమైన ఆడపిల్లల బంగారు భవిష్యత్‌కు బాటలు వేద్దామని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటో రియంలో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బాలికా దినో త్సవం సందర్భంగా సంతకాల సేకరణ కార్య క్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు వారి హక్కులను స్వేచ్ఛాయుతంగా వాడుకునే స్వాతంత్ర్యాన్ని అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. అనంతరం బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జాతీయ బాలికా దినోత్సవ సంతకాల సేకరణ బ్యానర్‌పై సంతకాలు చేసి పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, జిల్లా సంక్షేమా .దికారి ఎం సరస్వతి, డీఆర్డీవో శ్రీలత, జిల్లా వైద్యాధికారి లలితా దేవి, ఆర్డీవోలు మహేశ్వర్, రాజు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ స్వరూపరాణి పాల్గొన్నారు.

రేపు డాక్టర్ పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ

సుభాష్‌నగర్, జనవరి 22: నేషనల్ హెల్త్‌మిషన్ ప్రోగ్రాం కింద ఎంఎల్‌హెచ్‌పీ డాకర్లుగా కాంట్రాక్టు పద్ధతిపై పని చేసేందుకు ఈనెల 24న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంబీబీఎస్ చేసిన వారు అర్హులని తెలిపారు. విద్యార్హతతోపాటు వయస్సు, కుల ధ్రువీకరణ పత్రం లోకల్ స్టేటస్, 1 నుంచి 10 తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, కౌన్సిల్ రిజిస్ట్రేషన్, ఒక సెట్టు జిరాక్స్ కాపీతోపాటు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటు విరమించుకోవాలి

సుభాష్‌నగర్, జనవరి 22: జలాశయాల్లో విద్యుత్ కేంద్రాల ఏర్పాటు ఆలోచనను ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు మాల కనకయ్య ఓ ప్రకటనలో కోరారు. సోమవారం రాష్ట్రంలో జలాశయాల్లో సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారని తెలిపారు. ఈ సమావేశంలో నీటిలో తేలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అందులో భాగంగా లోయర్ మానేరు డ్యామ్‌లో విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రాతిపాదనలు తయారు చేశారన్నారు. ఈ డ్యాంలో చేపలు పట్టుకొని ఐదు వేల మంది మత్స్యకారులు జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. ఎల్‌ఎండీలో సోలార్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల వారందరూ రోడ్డున పడతారని అన్నారు. గత ప్రభుత్వం ఇలాంటి ప్రతిపాదనలు చేస్తే తామంతా ఆందోళన కార్యక్రమాలు చేయడంతో విరమించుకుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు. సమావేశంలో ప్రధానకార్యదర్శి కుమార స్వామి, పర్షయ్య, సంపత్, శంకర్, కిరణ్, శ్రీకాంత్, శ్రీనివాస్, సారయ్య, శ్రీనివాస్, రాజు, శ్రావణ్ పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు ఆస్తులను సంరక్షించాలి

● కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): జిల్లాలోని వక్ఫ్‌బోర్డు ఆస్తులను సంరక్షించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణపై అధికారులు, వక్ఫ్‌బోర్డు సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్లు, సభ్యులు వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిశీలించి తదుపరి జరుగనున్న సమావేశంలో పూర్తి సమాచారంతో నివేదిక రూపొందించి ఇవ్వాలని ఆదేశించారు. వక్ఫ్ ఆస్తులను గెజిట్ ప్రకారం ధరణిలో నమోదు చేయాలని, ఆక్రమణలకు గురైతే గుర్తించిన సమాచారాన్ని పరిశీలించి తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు. వక్ఫ్ ఆస్తుల్లో అద్దెకిచ్చిన వాటి వివరాలను పరిశీలించాలని, ఇప్పటి వరకు వసూలు చేసిన అద్దె, ఇంకా రావలసిన అద్దె బకాయిల వివరాలను తెలుపాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కె మహేశ్వర్, రాజు, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ఖాజానజీమొద్దీన్, డిప్యూటీ రిజిస్ట్రార్ బి ప్రవీణ్‌కుమార్, వక్ఫ్‌బోర్డు సహాయ ఇన్‌స్పెక్టర్ హర్షద్,అడ్వకేట్ అసద్‌అలీ సభ్యులు అన్సారీ పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడి మృతి

తంగళ్లపల్లి, జనవరి 22: తంగళ్లపల్లి మండలం మండెపల్లి గ్రామానికి చెందిన నేనర్ల ప్రశాంత్(24) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన నేనర్ల శంకర్- అరుణ దంపతుల కుమారుడైన ప్రశాంత్ భవన నిర్మాణం సెంట్రింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గతంలో ప్రమాదం జరగడంతో గాయలై సరిగా పనిచేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో మనస్థాపం చెందిన యువకుడు ఈ నెల 20 వ తేదీన గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కరీంనగర్ క్రైం, జనవరి 22 : కరీంనగర్ మానేరు బైపాస్‌రోడ్‌లో ఉజ్వల పార్క్ వద్ద ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఒకటో టౌన్ పోలీసులు తెలిపారు. ట్రాక్టర్ మానకొండూర్ మండలం వేగురుపల్లికి చెందిన అనరి అనిల్‌యాదవ్‌దిగా వెల్లడైందని తెలిపారు. ట్రాక్టర్‌ను సీజ్ చేయగా, పారిపోయిన డ్రైవర్ తప్పట రవీందర్, యజమానిపై కేసు నమోదు చేశామన్నారు.

నేడు కేడీసీలో అతిథి అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూలు

కేయూ క్యాంపస్, జనవరి 22 : హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్, మైక్రో బయాలజీ సబ్జెక్టులో ఒక్కో పోస్టుకు అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులతో పాటు నెట్, స్లెట్, పీహెచ్‌డీ కలిగిన వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు జనవరి 23న మంగళవారం ఉదయం 11 గంటలకు ధృవపత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

రూ.6,800 పలికిన పత్తి ధర

జమ్మికుంట, జనవరి 22: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.6,800 పలికింది. సోమవారం మార్కెట్ యార్డుకు 53మంది రైతులు 430క్వింటాళ్లు విడి పత్తి, ఇద్దరు రైతులు మూడు క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం ద్వారా గరిష్ఠ ధర రూ.6,800, కనిష్ఠ ధర రూ.5,500 చెల్లించి కొనుగోళ్లు చేపట్టారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) 978క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది.

ఉషు జట్టు రాష్ట్ర కోచ్‌గా రాణావిక్రమ్ గాంధీ


రాణావిక్రమ్ గాంధీ

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 22: జార్ఖండ్ రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి 28వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య ఉషు పోటీల రాష్ట్ర జట్టుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గంభీరావుపేటకు చెందిన భార రాణావిక్రమ్ గాంధీ కోచ్ కమ్ మేనేజర్‌గా ఎంపికయ్యారు. ఈ పోటీల్లో రాష్ట్ర జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తారని ఎస్‌జీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా ఎస్‌జీఎఫ్ ప్రధానకార్యదర్శి పోతన శ్రీనివాస్, ఉషు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎడవెల్లి విజయేంద్రరెడ్డి, భార విద్యాసాగర్, జి.శుశాంక్‌రెడ్డి అభినందించారు.

గంజాయి పట్టివేత : ఇద్దరు నిందితుల అరెస్టు

కరీంనగర్ క్రైం, జనవరి 22 : కరీంనగర్‌లోని సంతోష్‌నగర్‌లో ఈ నెల 20న సాయంత్రం పోలీసుపెట్రోలింగ్ సందర్భంగా ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 1,100 కిలోల నిషేధిత గంజాయి పట్టుబడిందని రెండో ఠాణా పోలీసులు తెలిపారు. కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కనమల్ల ప్రభుదయాల్(20), కరీంనగర్ విద్యానగర్‌కు చెందిన తెల్ల మహేష్‌బాబు(23)ల వద్ద గంజాయి పట్టుబడగా కేసు నమోదు చేసి అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌లో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలుచేసి కొంత వినియోగిస్తూ, కొంత విక్రయిస్తున్నారని తెలిపారు.

వేములవాడకు పోటెత్తిన భక్తులు

● నిరంతరాయంగా స్వామివారి దర్శనం


వేములవాడలో భక్తుల రద్దీ


వేములవాడలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలు


కొండగట్టులో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

వేములవాడ, జనవరి 22: ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ సోమవారం భక్తజన ప్రవాహంగా మారింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లడానికి ముందు ఇష్ట దైవమైన రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు గత కొద్ది వారాలుగా వేలాదిమంది భక్తులు వేములవాడకు తరలివస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం వేలాదిమంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి రాజన్న దర్శనం కోసం తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే ఆలయ కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, శీఘ్రదర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి చేరుకుని తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని తరించారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. స్వామి వారి నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతం తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న కారణంగా ముందుగా ప్రకటించిన విధంగా గర్భాలయంలో రుద్రాభిషేకం, అన్నపూజ తదితర ఆర్థిక సేవలను నిలిపివేసి శీఘ్రదర్శనం అమలు చేశారు. అయినప్పటికీ స్వామి వారి సర్వ దర్శనం కోసం సుమారు మూడు గంటల సమయం, శీఘ్ర దర్శనంకు సుమారు గంటకు పైగా సమయం పట్టింది. కోడెమొక్కు చెల్లింపుకు సుమారు నాలుగు నుంచి ఐదు గంటలకు పైగా సమయం అవసరం అయింది. రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం కోసం భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆదివారం తెల్లవారుజామున ప్రాతఃకాల పూజ నుంచి సోమవారం రాత్రి నిశి పూజ వరకు ఆలయాన్ని నిరంతరాయంగా తెరిచి ఉంచారు. దీంతో భక్తులు ఆదివారం రాత్రి అంతా స్వామివారిని దర్శించుకునే అవకాశం లభించింది. రాత్రివేళ సైతం భారీ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఫలితంగా సోమవారం మధ్యాహ్నం వరకు భక్తుల రద్దీ కొంత మేరకు తగ్గుముఖం పట్టింది. ఆది,సోమవారాలలో కలిపి సుమారు 80 వేలకు పైగా భక్తులు స్వామివారి దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. అనుబంధ ఆలయమైన బద్ది పోచమ్మ దేవాలయం కూడా భక్తులతో రద్దీగా మారింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనం సమర్పించారు. ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో ఏఈఓ బి. శ్రీనివాస్, పర్యవేక్షకులు తిరుపతిరావు, అల్లి శంకర్, ప్రోటోకాల్ విభాగం పర్యవే క్షకుడు సిరిగిరి శ్రీరాములు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సీతారాములకు ప్రత్యేక పూజలు

వేములవాడ : అయోధ్యలో శ్రీ బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలోని సీతారామచంద్ర స్వామివార్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు వేద పండితులు సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో డి కృష్ణప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పాల్గొన్నారు.

కొండగట్టులో రాములోరికి ప్రత్యేక పూజలు

మల్యాల: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో సోమవారం శ్రీసీతారామలక్ష్మణులకు ప్రత్యేక పూజలు జరిపారు. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఉత్సవమూర్తులకు అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టీ మారుతీస్వామి, ఏఈవో బుద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

ముత్తారం జనవరి 22: మండలంలోని మైదంబండ గ్రామంలో ఓ మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై ముత్తారం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. గ్రామానికి చెందిన ఎర్రం సురేష్ అనే వ్యక్తి ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో అదే గ్రామానికి చెందిన కొంతమందికి తెలియజేయడంతో ఎర్రం సురేష్‌ను మందలించి అక్కడి నుంచి పంపించారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

చందుర్తి, జనవరి 22: ఉపాధి లేక గల్ఫ్ వెళ్లేందుకు ప్రయత్నించి అనారోగ్య కారణాలతో మెడికల్ రిపోర్టు అన్‌ఫిట్ కావడంతో జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఆదివారం జరిగింది. పోలీసుల, గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గసికంటి అజయ్ (23) అనే యువకుడు గ్రామంలో సరైన ఉపాధి లేక గత కొద్ది రోజుల నుంచి గల్ఫ్ వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాడు. యువకుడు గతంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో మెడికల్ రిపోర్ట్‌లో పలుమార్లు అన్‌ఫిట్ కావడంతో మనస్తాపం చెంది ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుమారునికి ఫోన్లు వస్తున్నప్పటికీ ఫోన్ మాట్లాడడం లేదని తల్లిదండ్రులు చూసేసరికి దూలానికి ఉరివేసుకొని కనిపించాడు. వెంటనే తలుపులు తీసి ఆస్పత్రికి తరలించే వరకే మృతి చెందినట్లు తెలిపారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

వేర్వేరు చోట్ల రెండు కార్లు దహనం


సర్వారంలో దహనమైన కారు


బల్వంతాపూర్‌లో దహనమైన కారు

ముత్తారం జనవరి 22: మండలంలోని మైదబండ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వారం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి కారు దగ్ధం అయింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. ఆదివారం సాయంత్రం మైదబండ గ్రామానికి ఒక కారు వచ్చిందని అక్కడ గొడవ జరగడంతో ఆ కారు తిరుగు ప్రయాణంలో లక్కారం కాశిపల్లె మీదుగా అతివేగంగా వెళ్లి సర్వారం గ్రామాల్లో అదుపుతప్పి డ్రైనేజీలో పడిందని గ్రామస్థులు తెలిపారు. కారు అదుపు తప్పడంతో కారు అక్కడే వదిలేసి అందులో ఉన్న వారు వెళ్లిపోయారని సోమవారం తెల్లవారుజామున కారు దగ్ధమై ఉందని తెలిపారు. కారు దహనం చేసిన వారు ఎవరై ఉంటారని స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కారును పరిశీలించారు. ఇప్పటివరకు కారుకు సంబంధించిన వ్యక్తులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని ఎస్‌ఐ మధుసూదన్ రావు తెలిపారు. కారు దహనం కావడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. మైదంబండ గ్రామానికి ఆదివారం కారులో వచ్చి బియ్యాని కిష్టస్వామిపై దాడికి పాల్పడ్డారని తిరుగు ప్రయాణంలో ఇలాంటి సంఘటన జరిగిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

కారుకు నిప్పటించిన దుండగులు

మల్యాల: మండలంలోని బల్వంతాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు నక్క అనిల్ కారును గుర్తు తెలియని వ్యక్తులు నిప్పటించి దహనం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి... రాజారంకు చెందిన తన మిత్రుని కారును తీసుకువచ్చి అనిల్ వాడుకుంటున్నాడు. ఆదివారం తన ఇంటి వద్ద రాత్రి 11 గంటలకు పార్కింగ్ చేసి ఇంట్లోకి వెళ్లాడు. కొద్ది సేపటి తరువాత మంటలతో శబ్దం రావడాన్ని అనిల్ తండ్రి గుర్తించాడు. కుటుంబ సభ్యులు బయటకు వచ్చి మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో కారు లోపలి భాగం, టైర్లతో పాటు దాదాపుగా పూర్తిగా కారు దహనం అయింది. కారు కింద కర్ర దుంగ పెట్టి పెట్రోల్ పోసి నిప్పటించినట్లు తెలుస్తోందని బాధితుడు అనిల్ తెలిపాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అనిల్‌ను పరామర్శించి కాలిపోయిన కారును పరిశీలించారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్సై అశోక్‌ను ఆదేశించారు.

ధర్మపురిలో వేద పారాయణం


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, జనవరి 22: ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సంపూర్ణ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణం, సంపూర్ణ రుగ్వేద హవనం, సంపూర్ణ సామవేద పారాయణం కార్యక్రమాలు ఐదవ రోజు సోమవారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ కేదారి ఘనాపాఠి మరో 21 మంది వేదపండితులు యథావిధిగా రుగ్వేద హవనం, సామవేద పారాయణం, శ్రీ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణం, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ మండపంలో కూడా వేదపండితులు పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూజల్లో పాల్గొని ఆశీర్వచనం పొందారు. ఆలయం పక్షాన వేదపండితులు, అర్చకులు ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ వేదపండి తులు బొజ్జ రమేష్‌శర్మ, ముత్యాలశర్మ, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇందారపు రామయ్య, ఆలయ మాజీ చైర్మన్ సంగనభట్ల దినేష్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు నగునూరు గురుకుల కళాశాలలో జాతీయ సదస్సు

కరీంనగర్‌రూరల్, జనవరి 22: తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల నగునూరులో ఈ నెల 23న జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి సమత ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి హైదరాబాద్ సౌజన్యంతో రసాయన శాస్త్రం, సూక్ష్మజీవ శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్, మానిటరింగ్ టెక్నిక్స్ అనే అంశంపై ఈ నెల 23, 24 తేదీల్లో రెండు రోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుని సదస్సులో పాల్గొనవచ్చన్నారు.

31నుంచి పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు

గణేశ్‌నగర్,జనవరి 22 : ఎస్.యూ పరిధిలోని పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు 31వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఎం.బీ.ఏ ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు, ఎం.సి.ఏ. ఫిబ్రవరి 12 వరకు ఎం.ఏ, ఎం.కామ్ ,ఎం.ఎస్సీ, ఎం.ఎస్.డబ్ల్యూ పరీక్షలు ఫిబ్రవరి 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఎస్.యూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎస్ వి శ్రీ రంగప్రసాద్ తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయి.

లోన్ యాప్ వేధింపులు భరించలేక యువకుడి ఆత్మహత్యాయత్నం

కోల్‌సిటీ, జనవరి 22: లోన్ యాప్ వేధింపులు భరించలేక గోదావరిఖని 7ఎల్‌ఈపీ కాలనీకి చెందిన ఆకుల మహేష్(24) అనే యువకుడు సోమవారం రాత్రి ఇంటి సమీపంలోని రైల్వే ట్రాక్‌పై బొగ్గు రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో రైలు ఇంజన్ మహేష్‌ను పట్టాలపై కొంతదూరం నెట్టుకెళ్లింది. దీంతో అతని ఎడమ చేయికి తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నాడు. మహేష్ సోదరుడు రాకేష్ కథనం ప్రకారం ఎంబీఏ పూర్తి చేసిన మహేష్ సింగరేణిలో ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్నాడు. ఇటీవలే ఓ యాప్‌లో రుణం తీసుకున్నాడు. చాలా వరకు డబ్బులు కట్టాడు. అయినా ఇంకా వడ్డీలు, లేట్ ఫీజులతో రూ.29,860బకాయి చెల్లించాలని, లేకపోతే వాట్సాప్‌లో నీ ఫొటో, నీ కుటుంబ సభ్యుల ఫొటోలు పెట్టి నీ బంధుమిత్రులందరికీ అసభ్యంగా మెసేజ్‌లు పంపుతామంటూ బెదిరించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన మహేష్ తన స్నేహితుడికి ఫోన్ చేసి వాపోయాడు. అనంతరం రైలు కింద పడి ఆత్మహత్యాయత్నం చేశాడు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

గుర్తుతెలియని మహిళ మృతి


మహిళ మృతదేహం

కరీంనగర్ క్రైం, జనవరి 22: కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో స్పృహ కోల్పోయిన గుర్తుతెలియని మహిళ మరణించిందని ఒకటో ఠాణా పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో గుర్తుతెలియని మహిళ(30-35) బస్టాండ్‌లో స్పృహకోల్పోగా ఆర్టీసీ సిబ్బంది వెంటనే ఆమెను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించిందని వైద్యులు వెల్లడించారు. మహిళ మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. మహిళను గుర్తించిన వారు పోలీసులు ఫోన్ నెంబరు 8712670761, 9908440822కు సమాచారం అందించాలని కోరారు.

అంతర్‌జిల్లా నేరస్థుడిపై పీడీ యాక్ట్ అమలు

సిరిసిల్ల క్రైం, జనవరి 22: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్‌కు చెందిన అంతర్‌జిల్లా నేరస్థుడైన కటుకోజ్వల రమేశ్ చారి(37)కు పీడీయాక్ట్ అమలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో అమాయక ప్రజలను నమ్మించి మోసాలకు పాల్పడుతున్నాడని రమేశ్‌చారిపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పీ.డీ.యాక్ట్ అమలుకు ఉత్తర్వులు ఇవ్వగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు నిందితుడికి ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి ఉత్తర్వులు అందజేసి సోమవారం చర్లపల్లి జైలుకు తరలించారు. గతంలో రమేశ్‌చారి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో నిరుద్యోగులను మోసం చేసి ఉద్యోగాలు పెట్టిస్తానని చెప్పి నమ్మించి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేయడంతో అతనిపై ఎనిమిది కేసులు నమోదయ్యాయి. దీంతో కరీంనగర్ కమిషనరేట్‌లో పీడీయాక్ట్‌తో జైలుకు వెళ్లివచ్చాడు. సిరిసిల్ల, వీర్నపల్లి, వేములవాడ, తదితర ప్రాంతాలు తిరుగుతూ తక్కువ ధరకు బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులు సరఫరా చేస్తానని అమాయక ప్రజలను నమ్మించి కోట్ల రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడడంతో అతనిపై 12కేసులు నమోదుచేసి పీడీ యాక్ట్‌తో అరెస్ట్ చేశారు.

హరిహర జ్యువెల్లర్స్ 25వ వార్షికోత్సవం

కరీంనగర్ టౌన్, జనవరి 22: నగరంలోని హరిహర జ్యువెల్లర్స్ 25వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జ్యువెల్లర్స్ యజమాని చిట్టిమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 1998 జనవరి 22న స్థాపించిన మా సంస్థ నూతనంగా ఇటీవల సెకండ్ బ్రాంచిని టవర్ టు గంజ్ రోడ్డులో ప్రారంభించామని అన్నారు. నమ్మకమే పెట్టుబడిగా సరికొత్త బంగారు, వెండి ఆభరణాలతో ఎప్పటికప్పుటి ట్రెండ్‌కి తగ్గట్టు కస్టమర్ల ఆదరాభిమానాలతో వారి మన్ననలను పొందుతుందని అన్నారు.

బాలసదనం భవనానికి మరమ్మతులు చేయించండి

కరీంనగర్ టౌన్, జనవరి 22: నగరంలోని బాలసదన భవనం చాలా పాతబడి శిథిలావస్థకు చేరుకుందని, వెంటనే మరమ్మత్తులు చేయించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) ప్రఫుల్ దేశాయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం పిల్లల సంరక్షణ కేంద్రాల తనిఖీలో భాగంగా బాలసదనంను తనిఖీ కమిటీతో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి సరస్వతి, బాలల సంక్షేమ సమితి ఛైర్‌పర్సన్ ధనలక్ష్మి, డీసీపీవో శాంత, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, మెడికల్ ఆఫీసర్స్ రత్నమాల, పృథ్వీ, బాలసదనం సూపరింటెండెంట్ సంతోషి పాల్గొన్నారు.

'బహుముఖ ప్రజ్ఞాశాలి పొన్నం రవిచంద్ర'

కరీంనగర్, జనవరి 22(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): బహుముఖ ప్రజ్ఞాశాలి పొన్నం రవిచంద్ర అని, అందుకే ఆయనకు డాక్టరేట్ పురస్కారం దక్కిందని పెద్దపల్లి అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్‌లాల్ అన్నారు. సోమవారం నగరంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ రవిచంద్ర పాత్రికేయులుగా రచయితగా, సాంస్కృతికకార్యకర్తగా, రైతు బిడ్డగా, స్నేహశీలిగా, సినీ రచయితగా వివిధ రంగాలలో విజయాలు సాధించారని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టరేట్ సాధించిన పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ నాకు ఒక పెద్దకుటుంబం మీ ద్వారా లభించిందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ అధ్యక్షత వహించగా, డిటిసి మామిండ్లచంద్రశేఖర్, బోయినపల్లి నర్సింగరావు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్‌చంద్ర, సీనియర్ పాత్రికేయులు గాగోజు నాగభూషణం, వరాల మహేష్, కోలరాంచంద్రారెడ్డి, సయ్యద్ ముజాఫర్, గౌతం, తంగడ అశోక్‌రావు, లక్ష్మణ్‌కుమార్, చంద్రమౌళి, వెంకటేశం, దశరథం, అనిల్‌కుమార్, సివికుమార్, కందుకూరి అంజయ్య, కూకట్ల తిరుపతి, బసవేశ్వర్, సరసిద, సదాశ్రీ, ఆనంద్, పిఎస్‌రవీంద్ర, రాము, ఇటిక్యాల గుండు రమణయ్య పాల్గొన్నారు.

పురాణం మహేశ్వరశర్మకు చంద్రశేఖరశాస్త్రి స్మారక పురస్కారం

కరీంనగర్ కల్చరల్, జనవరి 22: నగరంలోని గణేశ్‌నగర్‌లో గణేశ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం నమామి సేవా సమితి ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ నేతృత్వంలో ప్రముఖ పౌరాణికులు మల్లాది చంద్రశేఖరశాస్త్రి సమారాధనా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి పక్షాన అందించే శ్రీగురు మల్లాది చంద్రశేఖరశాస్త్రి విశిష్ట పురాణ పండిత పురస్కారాన్ని కరీంనగర్ పాతబజార్ గౌరీశంకరాలయ అర్చకుడు, పండితుడు పురాణం మహేశ్వరశర్మకు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పాల్గొన్నారు.

కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ బోర్డు తొలగించడం బాధాకరం

కరీంనగర్ టౌన్, జనవరి 22: నగరంలో కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ బోర్డును గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడం బాధాకరమని మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. నగరానికే ఆకర్షణీయంగా నిలిచిన రెస్ట్‌హౌజ్ బోర్డును తొలగించడాన్ని ఆయన ఖండించారు. కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ బోర్డును తిరిగి యథావిధిగా ఏర్పాటు చేయాలని నగర ప్రజల పక్షాన డిమాండ్ చేశారు.

●కరీంనగర్ టౌన్, జనవరి 22: నగరంలోని ప్రభుత్వ అతిథిగృహం(కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్) పేరును మార్చడం సరి కాదంటూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఒక ప్రకటనలో ఖండించారు. గెస్ట్‌హౌజ్‌కు కరీంనగర్ పేరు ఉండటం ఇష్టం లేదా లేక కరీంనగర్‌కు గొప్ప పేరు రావడం నచ్చటం లేదా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

వాణిజ్య పన్నులశాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడిగా భిక్షపతి

కరీంనగర్ టౌన్, జనవరి20: తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడిగా ఏసీటీవో గుంటి భిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.కృష్ణవేణి, కె.అనిల్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎం.ఎ.బారీ, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ సలావుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎం.రజిత, జాయింట్ సెక్రటరీలుగా జి.సునిత, ఎండి.ఇలియాజుద్దీన్, జి.రాజేశ్వర్‌రావు, కె.నరేశ్, కోశాధికారిగా కె.శ్రీనివాస్ ఎన్నికైనట్లు ప్రకటించారు. తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముజాహిద్ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానించారు.

కరసేవకులకు సన్మానం

సుభాష్‌నగర్, జనవరి 22: అయోధ్యలోని రామ మందిరంలో రాంలల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఆనాడు పోరాటంలో పాల్గొన్న కరీంనగర్ కరసేవకులను నగరంలోని రెనే ఆసుపత్రి ఛైర్మెన్ డాక్టర్ బంగారి స్వామి సన్మానించారు. సోమవారం ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆనాటి కరసేవకులు బొమ్మకంటి కిషన్, గుజ్జ శ్రీనివాస్, సాయిని మల్లేశం, కోమల ఆంజనేయులు, సూర్యభానులను ఘనంగా సన్మానించారు.

రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి



పనులపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక జనవరి 22: మండల కేంద్రంలోని రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. పోలీస్‌స్టేషన్ నుంచి నర్సింగాపూర్ గ్రామం చివరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలని రానున్న సమ్మక్క సారలమ్మ జాతరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. తను ప్రజలకు ఇచ్చిన మాట ప్రతి ఒక్కటి నేరవేరుస్తానని అన్నారు. కార్యక్రమములో అధికారులు, నాయకులు తెలిపారు.

కొవ్వొత్తులతో కాంగ్రెస్ నాయకుల నిరసన



హుజూరాబాద్‌లో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

హుజూరాబాద్, జనవరి 22: హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత్ జోడో యాత్ర సందర్భంగా అస్సాంలోని సోనిత్‌పూర్ జిల్లాలో బీజేపీ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం కాంగ్రెస్ నాయకులు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిపో క్రాస్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని అడ్డుకోవడం దుర్మార్గపు చర్య

హుజూరాబాద్ : అస్సాంలో ఆలయం లోపలికి వెళ్లకుండా ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అని టీపీసీసీ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ అన్నారు. సోమవారం హుజూరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ కార్యకర్తలు రాహుల్‌గాంధీ యాత్రపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

హుజూరాబాద్‌రూరల్, జనవరి 22: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉద్యోగ రంగంలో రాణించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని ప్రముఖ ఎంఎన్‌సీ కంపెనీ సీనియర్ డెవలప్పర్ గాజుల సాయికుమార్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్ సూచించారు. సోమవారం మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రారంభోత్సవ సభకు హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రాక్టికల్, కమ్యూనికేషన్, లీడర్‌షిప్ స్కిల్స్ పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఈశ్వరయ్య, రిజిస్ట్రార్ వెంకటయ్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మార్మోగిన శ్రీరామ నామ స్మరణ





తీగలగుట్టపల్లి రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు, శంకరపట్నంలో..



జాన్సన్‌గ్లోబల్ పాఠశాలలో శ్రీరాం ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శన

కరీంనగర్‌రూరల్, జనవరి 22:అయోధ్యలో శ్రీరామ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా తీగలగుట్టపల్లిలోని కోదండ రామాలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి అభిషేకం నిర్వహించారు. అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి స్థానిక కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులు తిలకించారు.

●కరీంనగర్ రైల్వేస్టేషన్‌లో పనిచేస్తున్న హమాలీలు రైల్వేస్టేషన్ ఆవరణలో శ్రీరాముడి చిత్రపటానికి పూజలు చేశారు. గూడ్సు నుంచి వచ్చిన యూరియా బస్తాలపై జైశ్రీరాం అనే అక్షరాలు రాసి, జైశ్రీరాం నినాదాలు చేస్తు లోడింగ్ అన్‌లోడింగ్ చేసి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.

● కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలో వేణుగోపాలస్వామి దేవాలయంలో పూజారి చిగురాల మధుసూదనచారి, మన్విత్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవమూర్తులకు, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో పల్లకీ సేవ నిర్వహించి ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, ఉప సర్పంచ్ సంపత్‌రావు, కోరుకంటి వేణుమాధవ్ పాల్గొన్నారు.

●**కరీంనగర్ కల్చరల్:** నగరంలోని పలు విద్యాసంస్థల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మానేరు విద్యాసంస్థలో జరిగిన వేడుకల్లో ఛైర్మన్ కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డి పాల్గొన్నారు. మంకమ్మతోట, భగత్‌నగర్ సిద్ధార్థ విద్యాసంస్థల్లో జరిగిన కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు. కోతిరాంపూర్‌లోని అచీవర్స్ పాఠశాలలో విద్యార్థులు శ్రీరాం ఆకృతిలో కూర్చున్న ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో డైరెక్టర్ వేంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి పాల్గొన్నారు. జాన్సన్‌గ్లోబల్ పాఠశాలలో విద్యార్థులు శ్రీరాం ఆకృతిలో ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మహిపాల్, వర ప్రసాద్, హరికృష్ణ, శ్రీరాంరెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

●**సుభాష్‌నగర్:** నగరంలోని ఐఎంఏ హాలులో ఐఎంఏ ఆధ్వర్యంలో శ్రీరాముడికి పలువురు వైద్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

●**హుజూరాబాద్:** హుజూరాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద శ్రీసీతారాముల కల్యాణం వేదమంత్రోచ్ఛరణాల మధ్య అర్చకులు ఘనంగా జరిపించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దంపతులు హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అలాగే కిందివాడలోని రామాలయంలో నవకలశ అభిషేకం చేశారు.

●**శంకరపట్నం:** మండలంలోని అన్ని గ్రామాల్లోని శ్రీరామ, హనుమాన్ దేవాలయాలను మామిడి తోరణాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. కేశవపట్నం హనుమాన్ దేవాలయంలో ఉత్సవమూర్తులను శోభయాత్ర నిర్వహించారు.

●**సైదాపూర్:** మండలంలోని అన్ని గ్రామాలలో ఆలయాల వద్ద ప్రత్యే పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

●**జమ్మికుంట:** అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని కోదండ రామాలయం, శివాలయం (బొమ్మలగుడి)లో భక్తుల సౌకర్యార్థం అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించేందుకు నిర్వాహకులు ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు.

●**హుజూరాబాద్ రూరల్:** తుమ్మనపల్లిలోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం, కందుగులలోని ఉమామహేశ్వర స్వామి దేవాల యాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక స్క్రీన్‌లను ఏర్పాటు చేసి అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠను వీక్షించారు.

●**తిమ్మాపూర్:** మండలంలోని ఆలయాలు రామనామ స్మరణతో మారుమోగాయి. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

●**చొప్పదండి:** చొప్పదండిలోని సాయిబాబా ఆలయంలో ట్రస్టు ఆధ్వర్యంలో ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేయగా, శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తులు తిలకించారు. ఈ సందర్భంగా భజన, కోలాట కార్యక్రమాలు నిర్వహించగా, అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగయ్య, దూస రాము, కటుకం మహేష్ వీహెచ్‌పీ అధ్యక్షులు పడకంటి కృష్ణ, చేపూరి సత్యనారాయణగౌడ్, సాయి మహిళా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

●**గన్నేరువరం:** మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం, భక్తమార్కండేయ ఆలయం, ఖాసింపేట మానసాదేవి ఆలయం, పారువెల్ల శ్రీలక్ష్మీగణపతి ఆలయాల్లో శ్రీరాముల వారి ఉత్సవ విగ్రహాలను అలంకరించి పూజలు నిర్వహించారు. బాల రాముడి ప్రాణప్రతిష్ఠను వీక్షించడానికి భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

●**చిగురుమామిడి:** మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం బాల రాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అచీవర్స్ పాఠశాలలో..

ఉషు పోటీలకు క్రీడాకారుల ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 22: జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో ఈనెల 24 నుంచి 28వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి ఉషూ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు రాష్ట్ర ఎస్‌జీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఐలయ్య తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన బి.హరిశ్చంద్రప్రసాద్, పి.స్వప్నిక్, కె.అక్షిత, పి.శ్రీనిధిలు అండర్-19 విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

ఎస్‌యూ విద్యార్థుల ప్రతిభ

గణేశ్‌నగర్, జనవరి22: శాతవాహన విశ్వవిద్యాలయంలోని ప్రాంగణ కళాశాలైన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌కు చెందిన విద్యార్థులు రాయకంటి వంశీ, ఎంకాం ద్వితీయ సంవత్సరం, మంథని సుష్మ ఎంబీఏ ద్వితీయ సంవత్సరం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ కళాశాలకు చెందిన పి.సంధ్యారాణి ఎంఏ తెలుగు మొదటి సంవత్సరం విద్యార్థిని కేంద్ర ప్రభుత్వ యువజన కార్యకలాపాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎం.ఎల్ ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ వారు ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్నారు విద్యార్థులను శాతవాహన వీసీ సంకశాల మల్లేష్, రిజిస్టర్ ప్రొఫెసర్ ఎం.వరప్రసాద్ అభినందించారు.

మతతత్వ పార్టీలకు ప్రజలే గుణపాఠం చెబుతారు



కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్ అర్బన్, జనవరి 22: మతతత్వ పార్టీలకు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ అన్నారు. అసోం రాష్ట్రంలో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రపై బీజేపీ కార్యకర్తల దాడిని ఖండిస్తూ టీపీసీసీ పిలుపు మేరకు సోమవారం కరీంనగర్ బస్టాండ్ నుంచి వఒకటో టాణా చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతున్న మార్గంలో బీజేపీ కార్యకర్తలు ర్యాలీ చేపట్టి ఉద్దేశ పూర్వకంగానే కాంగ్రెస్ నేతలు ప్రయాణిస్తున్న వాహనాలపై దాడి చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, చర్ల పద్మ, పులి అంజనేయులుగౌడ్, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్‌కుమార్, మడుపు మోహన్, సిరాజు హుస్సేన్, అబ్దుల్ రహమాన్, ఇర్ఫాన్, రామిడి రాజిరెడ్డి, పడిశెట్టి భూమయ్య విక్టర్, దన్నసింగ్, హైమద్, పెద్దిగారి తిరుపతి, వెన్న రజిత పాల్గొన్నారు.

ప్రజాభవన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, జనవరి22: మండలంలోని మహాత్మానగర్ ఎల్ఎండీ కాలనీలో గల మానకొండూర్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయం(ప్రజాభవన్) ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తన సతీమణి కవ్వంపల్లి అనురాధతో కలిసి హాజరై ప్రజాభవన్ కార్యలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నేటి నుంచి క్యాంప్ కార్యలయంలోనే ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు మోరపల్లి రమణారెడ్డి, జిల్లా, మండల నాయకులు ఎస్ఎల్ గౌడ్, గోపు మల్లారెడ్డి, సిరిగిరి రంగారావు, సురేందర్‌రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, గవ్వ రవీందర్ రెడ్డి, సమద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పలువురుకి కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి అందజేశారు.



ప్రజాభవన్ కార్యలయంలోకి ప్రవేశిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఆరుతడి పంటలు సాగు చేయాలి

● హుజూరాబాద్ ఏడీఏ సునీత

సైదాపూర్, జనవరి 22: యాసంగి సీజన్‌లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు స్వల్పకాల ఆరుతడి పంటలను సాగు చేసేందుకు మొగ్గు చూపాలని హుజూరాబాద్ ఏడీఏ జి సునిత రైతులకు సూచించారు. సోమవారం ఏడీఏ సనిత మండల వ్యవసాయాధికారి వైదేహితో కలిసి సైదాపూర్ మండలంలోని పలు ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు. అనంతరం పంట పొలాల వద్దకు నేరుగా వెళ్లి వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ రైతులకు పలు సూచనలు చేశారు. తైబందీ పద్ధతిలో కెనాల్ నీటి విడుదలకు సూచనలు ఉన్నందున రైతులు సొంత నీటి సదుపాయం చూసి నాటు వేసుకోవాలన్నారు. మార్చి 31 తరువాత కెనాల్ నీరు లభ్యత లేకపోతే పంట చివరి దశలో సొంత నీటి వనరుల ద్వారా నీటి సదుపాయం కల్పించుకోవలసి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం నాటు వేసిన వరిలో మొగి పురుగు, జింకు లోపం, గమనించడం జరిగిందని, మొగి పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గూళికలు ఎకరానికి 4కిలోలు, పొలంలో నీరు బయటకు పోకుండా చూసుకోవాలన్నారు. నారు దశలో ఉన్నట్లయితే ఎకరా నారుమడికి రెండు కిలోల గుళికలను నారుమడిలో వేసుకోవాలన్నారు. జింకు లోప నివారణకు జింకు సల్ఫేట్‌ను రెండు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.

హన్మాన్ విగ్రహం ఏర్పాటుపై అభ్యంతరం

మానకొండూర్, జనవరి 22 : మానకొండూర్‌లోని బోరగుట్ట కాలనీలో సోమవారం కాలనీ వాసులు హన్మాన్ విగ్రహ ఏర్పాట్లకు సిద్ధం కాగా ఓ వర్గం వారు అది ఖబ్రస్తాన్ స్థలమని అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కరీంనగర్ రూరల్ ఏసీసీ కరుణాకర్‌రావు, స్థానిక సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. స్థలం వివాదంపై విచారణ చేపట్టాలని తహశీల్దార్‌ను కోరినట్లు సీఐ తెలిపారు. ఆర్ఐ జయలక్ష్మీ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టగా ప్రభుత్వ స్థలమని ఇందులో ఎవరూ కట్టడాలు చేపట్టరాదని ఆమె సూచించారు.

అయోధ్య కరసేవకులకు సన్మానం

గంగాధర, జనవరి 22: గంగాధర మండలం గట్టుబూత్కూర్‌లో అయోధ్య రామ మందిర పోరాటంలో పాల్గొన్న ఐదుగురు కరసేవకులను గట్టుబూత్కూర్ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి సన్మానించారు. అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా గట్టుబూత్కూర్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ విజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీనియర్ న్యాయవాది కరసేవకుడు జనార్ధన్‌రెడ్డి,గంగాధర మల్లయ్య, బొల్లబత్తిని లక్ష్మణ్,మంచాల రాజేశం, పూదరి రవిగౌడ్‌లు అయోధ్యలో రామ మందిరం నిర్మాణం చేపట్టాలని నెల రోజులు పోరాటం చేశారని గుర్తు చేశారు. రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్‌దేవాలయం, సీతారామస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కరసేవకులను సన్మానిస్తున్న సర్పంచ్

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం

చొప్పదండి, జనవరి 22: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని రుక్మాపూర్ పల్లెదవాఖానా, సాంబయ్యపల్లి, మంగళపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాలను, అంబేద్కర్ సంఘ భవనాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పకుండా నెరవేరుస్తారని, ఆ దిశగా ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, మున్సిపల్ ఛైర్మన్ గుర్రం నీరజ, వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి, సర్పంచులు చిలుక లింగయ్య, కొత్తపల్లి రామకృష్ణ, వెల్మ నాగిరెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మేడిపల్లి సత్యం

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ

కరీంనగర్ కల్చరల్, జనవరి22: అయోధ్య రామమందిరంలో రామ విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం మానేరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవుళ్లపురి పంచముఖ హనుమదీశ్వరాలయం నుంచి రామచంద్రాపూర్, భగత్‌సింగ్ విగ్రహం, గోదాంగడ్డ, సప్తగిరికాలని కోదండ రామాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఆనందం, అధ్యక్ష కార్యదర్శులు రేపాల కనకాచారి, మునుకుల విద్యాసాగర్‌రెడ్డి, కోశాధికారి శ్రీపతి, సంపత్‌గౌడ్, గునుకుల సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

సుభాష్‌నగర్, జనవరి 22: రోడ్డుపనులను అర్ధాంతరంగా నిలిపివేసిన కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోవాలని రజ్వీచమన్, సిటిజన్ కాలనీ వాసులు కోరారు. ఈమేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మకల్ గ్రామంలోని రజ్వీ చమాన్ రోడ్డు నెంబరు-1లో మేయిన్ రోడ్డుపై కొత్తగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు మూడు నెలల క్రితం మొదలు పెట్టి అర్ధాంతరంగా పనులు నిలిపివేశారని అన్నారు. కార్యక్రమంలో సయ్యద్ ముజాఫర్, సయ్యద్ అఫ్జల్, అమ్జద్‌అలీ, బద్రుద్దీన్, షాహిద్, ముస్తాఖ్, యూనుస్, బహావుద్దీన్, అలీముద్దీన్, జకీర్ తదితరులు పాల్గొన్నారు.

రాముని సైకత శిల్పం

కరీంనగర్ కల్చరల్, జనవరి 22: అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుత పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కలగూడూరు గ్రామానికి చెందిన కరీంనగర్‌లో నివాసముంటున్న సైకత శిల్పి లేబర్ అడ్డా భక్తాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో రాముని సైకత శిల్పాన్ని రూపొందించారు. భక్తులు, సందర్శకులు శిల్పాన్ని సందర్శించి శంకర్‌ను అభినందించారు.

బల్మూరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట రూరల్, జనవరి 22: హైదరాబాద్‌లోని అసెంబ్లీలో ఎమ్మెల్సీ అభ్యర్థులు బల్మూరి వెంకటనర్సింగ రావు, మహేష్‌గౌడ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్ రావు, బల్మూరి మాదవరావులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్ప గుచ్ఛం అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి

ఇల్లందకుంట, జనవరి 22: ఇల్లందకుంట మండలం లో పంట సాగు చేసే రైతులు ఆరుతడి పంటలు మాత్ర మే వేసుకోవాలని మండల వ్యవసాయ శాఖాధికారిని గుర్రం రజిత సూచించారు. సోమవారం మండలంలోని సీతంపేట, బూజునూర్ గ్రామాల్లోని పంట పొలాలను ఆమె పరిశీలించారు.

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

సైదాపూర్, జనవరి 22: సైదాపూర్ మండలంలోని ఆకునూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవణాన్ని గ్రామ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి పాలకవర్గంతో కలిసి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొల్ల రమ్య, వార్డు సభ్యులు గుడికందుల రాజు, శశిధర్‌రెడ్డి, భాగ్య, సదానందం, తిరుమల, పద్మ, రజిత పాల్గొన్నారు.

సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

జమ్మికుంట రూరల్, జనవరి 22: జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు హైమాస్ట్ లైట్లు, అక్రమ రైకుల షెడ్ నిర్మాణం, విద్యుత్ మోటర్, పల్లె ప్రకృతి వనాల్లో అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ పలువురు వార్డు సభ్యులు సోమవారం ప్రజావాణిలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

పరామర్శ

సైదాపూర్, జనవరి 22: మాజీ ఎమ్మెల్యే భర్త బొడిగ శోభ భర్త బొడిగ గాలన్న ఇటీవల మృతి చెందగా సోమవారం బీజేపీ నాయకుడు బొమ్మ శ్రీరాంచక్రవర్తి బొడిగ శోభతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గలకారణాలు అడిగి తెలుసుకున్నారు. బీజేపీ నాయకులు ఉన్నారు.

రాహుల్ యాత్రపై దాడి అప్రజాస్వామికం

మానకొండూర్, జనవరి 22 : అస్సోంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జూడో న్యాయ్ యాత్రపై జరిగిన దాడి అప్రజాస్వామికమని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మానకొండూర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

రామడుగు, జనవరి 22: మండలంలోని గోపాల్‌రావుపేటలో ఆల్ఫోర్స్, అక్షర హైస్కూల్ ఆధ్వర్యంలో గ్రామం లో ర్యాలీ నిర్వహించారు. అక్షర హైస్కూల్ విద్యార్థులు రాముడు, సీత, లక్ష్మణ, హనుమాన్ వేషధారణలతో అయోధ్యలో జరిగే కార్యక్రమాన్ని వివరించారు.

● సంక్షిప్త సమాచారం..

●కరీంనగర్ టౌన్: డీఐఈవో కార్యాలయంలో బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల గ్రంథపాలకుల (లైబ్రేరియన్ల) సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీఐఈవో జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, జిల్లా ప్రభుత్వ జూని యర్ కళాశాలల గ్రంథపాలకుల (లైబ్రేరియన్ల) సంఘం రాష్ట్ర నాయకులు ఎస్.రామ్మోహన్, ఎస్.రాజ్‌కుమార్‌తో పాటు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసకుమార్, మార్కండేయ, సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కిరణ్‌కుమార్, సరోజ, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోశాధికారి కె.విజయ, వెంకటలక్ష్మి, బి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

●గణేశ్‌నగర్: ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించే జూనియర్ లైన్‌మెన్ పోస్టుల నియామకం కొరకు గురువారం జేఎల్ఎం నాలుగో విడత జాబితాను నియామకం కొరకు అభ్యర్థుల యొక్క సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ తెలిపారు.

●సుభాష్‌నగర్: హుజూరాబాద్ నుంచి కరీంనగర్‌కు డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారి అంశంపై విచారణ జరిపించాలని జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సిరిశెట్టి రాజేశ్ కోరారు. ఈ మేరకు సోమవారం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు.

●కరీంనగర్ స్పోర్ట్స్: చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కోర్‌బాలో ఈనెల 28నుంచి ఫిబ్రవరి1 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి పాఠశాలల అండర్-14 బేస్‌బాల్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు సత్తాచాటాలని బేస్‌బాల్ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆకాంక్షించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన అక్షయ్‌కార్తీక్, ఎం.రఘులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో బేస్‌బాల్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. యూనిస్‌పాషా పాల్గొన్నారు.

●కరీంనగర్ కల్చరల్, జనవరి 22: మారుతినగర్ కాపువాడ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలతో పాటు 1992లో కరసేవలో పాల్గొన్న మాణిక్యరావు, రఘు, గుజ్జ శ్రీను, కుంటల మధు, మిర్యాల్‌కర్ ఆనంద్‌లను తోట అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.